జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు
ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 187 | SANDESHAM TIMES | బుధవారం 03 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.




# ఆర్టీసీకి 1000 ఈవీ బస్సులు

## గత ప్రభుత్వ పీపీఏల రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందన్న సీఎం

- విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం
- వినియోగదారుడే విద్యుత్ ఉత్పత్తిదారుగా మారే విధానాలకు ప్రోత్సాహం

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**

రాష్ట్రంలో పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాబోయే ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులన్నింటినీ ఈవీలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. దీనికి అనుబంధంగా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం నాడు సచివాలయంలో విద్యుత్ శాఖపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ. 1,053 కోట్ల భారం పడనుంది. రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కీలకమైన ఈ పరిశ్రమలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల (పీఎస్పీ) ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని, ఇందుకు జెన్‌కో, జలవనరుల శాఖ అధికారులు సంయుక్తంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు.

మిగతాది 2 లో...

**60 రోజుల్లోనే పనులు ప్రారంభం కావాలి**

రాష్ట్రాన్ని ఒక 'న్యూ ఎనర్జీ హబ్'గా మార్చాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐస్) పాలసీ కింద ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లోనే తమ పనులను ప్రారంభించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో 'పవర్ స్వాపింగ్' ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

**గత ప్రభుత్వ నిర్ణయాలతో రూ.9 వేల కోట్ల భారం**

గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చంద్రబాబు విమర్శించారు. విద్యుత్



## పవన్ చేతబడి మాంత్రికుడిలా మాట్లాడుతున్నారు

**కొబ్బరి చెట్లపై పవన్ వ్యాఖ్యలను తప్పుబట్టిన పేర్ని నాని**

- పవన్ కల్యాణ్ ఓ చేతబడి మాంత్రికుడూ అని ఘాటు విమర్శ
- శాస్త్రవేత్తలతో పరిశోధన చేయించాలని ప్రభుత్వానికి సూచన
- పరిపాలనపై దృష్టి పెట్టకుండా మంత్రాల మాటలేంటని ప్రశ్న
- పవన్ సినిమాలకు జనం లేరంటూ వ్యక్తిగత విమర్శలు
- దిగజారుడు రాజకీయాలకు చంద్రబాబు కేరాఫ్ అన్న పేర్ని నాని



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ చేతబడి మాంత్రికుడిలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి 'కళ్ల దిష్టి' తగలడమే కారణమని పవన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మంగళవారం ఘాటుగా స్పందించారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి మూఢనమ్మకాలను ప్రచారం చేయడం దారుణమని, ఆయన హోదా ఏమిటో స్పష్టం చేయాలని సవాల్ విసిరారు. "పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా మాట్లాడారా, లేక చేతబడి మాంత్రికుడి హోదాలో మాట్లాడారా? అసలు దిష్టి తగలడం అంటే ఏమిటి? రాష్ట్ర విభజన జరిగి తెలంగాణ ఏర్పడటమే దిష్టి తగలడమా? పవన్‌కు చేతబడి విద్యలు కూడా తెలుసేమో"

మిగతాది 2 లో...

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తున్నాం

- సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులను ఖండిస్తూ లేఖ రాస్తామన్న రేవంత్ రెడ్డి
- నేషనల్ హెరాల్డ్ పేరుతో మనీలాండరింగ్ కేసులు పెట్టి వేధించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నేషనల్ హెరాల్డ్ ప్రారంభించాలనుకున్నారని వెల్లడి

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**

సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారికి తెలంగాణ ప్రజలంతా అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తమ పార్టీ నేతలపై కేసులు పెడితే భయపడేది లేదని స్పష్టం చేశారు.



## ఢిల్లీలో జీఎంఆర్ అధికారులతో మంత్రి లోకేశ్ భేటీ

**విశాఖలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ**

- ఢిల్లీలో జీఎంఆర్ ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- విశాఖ వద్ద ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటుపై విస్తృత చర్చ
- దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ప్రణాళిక ఖరారు
- ఉత్తరాంధ్రకు గేమ్ ఛేంజర్ అవుతుందని అంచనా
- సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

2

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**

## హిందూ దేవుళ్లపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

- పెళ్లి చేసుకోని వారికి, మందు తాగే వారికి కూడా హిందుత్వంలో దేవుడు ఉన్నాడన్న రేవంత్
- సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ నేత చికోటి ప్రవీణ్ ఆగ్రహం
- రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత చికోటి ప్రవీణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హిందూమతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని, వివాహం కాని వారికి హనుమంతుడు,

మిగతాది 2 లో...



## హిందూ దేవుళ్లపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

రెండు పెళ్లిళ్లు చేసుకునే వారికి మరో దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని పేర్కొన్నారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలపై చికోటి ప్రవీణ్ తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి హిందూ దేవతలను కించపరిచేలా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రతి ఎన్నికలోనూ హిందువుల ఓట్లు అభ్యర్థించే ఆయన, హిందూ దేవుళ్ళపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడ ఏమిటని ప్రశ్నించారు. వెంటనే రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఈ వ్యాఖ్యలకు హిందువులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తున్నాం

దేశం కోసం గాంధీ కుటుంబం ఎంతో త్యాగం చేసిందని ఆయన కొనియాడారు. సాధారణంగా ప్రైవేటు సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని, కానీ ఎప్పుడో మూతబడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకోవాలని సోనియా గాంధీ భావించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలనే ఉద్దేశంతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పునరుద్ధరించే ప్రక్రియను చేపట్టారని పేర్కొన్నారు. పత్రికను నడిపేందుకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా కొంతమంది కాంగ్రెస్ నాయకులను తీసుకున్నారని అన్నారు. షేర్ క్యాపిటల్‌కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు బదిలీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చారని, ఇందులో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి సంబంధించినది లేదని ఆయన అన్నారు. అదే సమయంలో ఎవరు కూడా జేబులో ఒక్క రూపాయి వేసుకోలేదని స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులన్నీ నెహ్రూవేనని ఆయన వ్యాఖ్యానించారు. వారసత్వంగా ఉన్న పత్రికను నడపాలని సోనియా గాంధీ భావించారని, కానీ మనీలాండరింగ్ కేసులు పెట్టి వేధించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మానసిక ధైర్యం కోల్పోకుండా సోనియా, రాహుల్ గాంధీలు కేసులను ఎదుర్కొన్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ ప్రచారాన్ని అడ్డుకోవాలని మళ్లీ కేసులు పెట్టారని అన్నారు.

## ఆర్టీసీకి 1000 ఈవీ బస్సులు

కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) రద్దు నిర్ణయంతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందని, విద్యుత్‌ను వినియోగించుకోకుండానే కంపెనీలకు ఆ ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సమర్థ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే ఆ భారాన్ని సున్నాకు తగ్గించగలిగామని వివరించారు. ఈ సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌ల సీఎండీలు పాల్గొన్నారు.

## ముక్కొల్లు ఆర్ ఎస్ కే వద్ద అన్నదాతల ఆందోళన....

### ఆర్,ఎస్ కే అధికారుల తీరుపై మండిపడుతున్న రైతన్న




కృష్ణా జిల్లా సందేశం టైమ్స్ పెడన నియోజకవర్గం గూడూరు మండలం ముక్కొల్లు గ్రామ పంచాయతీ రైతులు మంగళవారం గ్రామంలోని ఆర్ ఎస్ కే నీ ముట్టడించారు. ఒకవైపు తుపాన్ ప్రమాదం ముంచి ఉంటే వారం క్రితం కోసిన తమ దాన్యాన్ని కొనకుండా అప్పటికప్పుడు కోసిన దళారుల ధాన్యం కొంటున్నారని, తమకు ధాన్యం పై కప్పుకోవడానికి భరకాలు యివ్వడం లేదని, తమ ధాన్యం తీసుకువెళ్ళాలి అని ఆర్ ఎస్ కే లో నమోదు చేసుకుని రోజుల తరబడి కూర్చున్న పట్టించుకోని అధికారులు దళారుల ధాన్యంకు మాత్రం రవాణాకు వాహనాలు పెడుతున్నారని, తాము అడిగితే మాత్రం వాహనాలు అందుబాటులో లేవని అంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గుడివాడలో జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





గుడివాడ డిసెంబర్ 02 నీ సందేశం టైమ్స్ గుడివాడ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో అండర్ - 14 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. 2026 జనవరి 19వ తేదీ నుండి 23 వరకు పోటీలు జరుగుతాయని ఆయన చెప్పారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జనవరి 19వ తేదీ నుండి ఐదు రోజులపాటు జరిగే పోటీల నిర్వహణపై.... పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే రాము మంగళవారం సమావేశం అయ్యారు. సమావేశంలో పాల్గొన్న గుడివాడ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్... పోటీల నిర్వాహకులతో ఎమ్మెల్యే రాము పలు అంశాలపై మాట్లాడారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా గుడివాడలో జరుగుతున్న పోటీలకు వచ్చే క్రీడాకారులు, కోచ్ లు, ఫెడరేషన్ పెద్దలకు ఇచ్చే ఆతిథ్యం, రవాణా, వసతి ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..... జాతీయస్థాయి పోటీలు నిర్వహించే అవకాశం గుడివాడకు రావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. పోటీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 45 జట్లు వస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు తలేత్తకుండా పోటీల నిర్వహణపై ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం సహకారంతో నిర్వహించే పోటీల విజయవంతానికి క్రీడాభిమానులు, దాతలు తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. నిర్ణీత సమయంలోపు వచ్చే తుది జట్ల జాబితా అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్, జాతీయ స్థాయి పోటీల నిర్వహణ కార్యదర్శి ఎస్.గంగాధర్, కమిటీ సభ్యులు ఎన్.రవిబాబు ,బి.అనిల్,యం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జీఎంఆర్ అధికారులతో మంత్రి లోకేశ్ భేటీ



ఆంధ్రప్రదేశ్‌లో ఏవియేషన్ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో విమానాశ్రయాల నిర్మాణ, నిర్వహణ దిగ్గజం జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. విశాఖపట్నం సమీపంలో దేశంలోనే మొట్టమొదటి 'ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ' అభివృద్ధిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటుతో విశాఖ ప్రాంతం విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు సంబంధించిన విద్య, శిక్షణలకు జాతీయ హబ్‌గా మారనుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను సైతం రాష్ట్రానికి తీసుకురానున్నారు. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే గేమ్ ఛేంజర్ అవుతుందని, రాష్ట్రంలో ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జీకే కిశోర్, సి.ప్రసన్న, పీయూష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ చేతబడి మాంత్రికుడిలా మాట్లాడుతున్నారు



అంటూ పేర్ని నాని ఎద్దేవా చేశారు. టెక్నాలజీ ఇంతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో కూడా దిష్టి, మంత్రాలు, చేతబడులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే శాస్త్రవేత్తలతో ఒక కమిటీ వేసి, కొబ్బరి చెట్లకు సోకిన వ్యాధిని గుర్తించి, వాటిని బతికించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల జీవనోపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. పరిపాలనపై దృష్టి సారించకుండా పవన్ కల్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని నాని విమర్శించారు. తెలంగాణలో రైతులు ఏపీతో పోటీపడి వరి, ఉద్యానవన పంటలు పండిస్తుంటే, ఇక్కడ మాత్రం పాలకులు ఇలా మాంత్రిక ప్రసంగాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కేవలం తమపై ఉన్న కేసులను మాఫీ చేసుకోవడానికి, దోచుకోవడానికే అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ వ్యక్తిగత ఇమేజ్‌ను కూడా నాని టార్గెట్ చేశారు. "పవన్ కల్యాణ్ సినిమాలకు మ్యాట్నీ షోలకు కూడా జనం వెళ్లడం లేదు. ఆయనను నమ్మి సినిమాలు తీసిన నిర్మాతలు రోడ్డున పడ్డారు. ఇప్పటికీ ఆ సినిమాలకు సంబంధించిన జీఎస్టీ కూడా కట్టలేదు" అని ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేసిన దుర్మార్గపు ప్రచారాలను ప్రజలు నమ్మారని, అయితే ఇప్పుడు వారి మోసాన్ని గ్రహించారని, తగిన సమయంలో కచ్చితంగా గుణపాఠం చెబుతారని పేర్ని నాని హెచ్చరించారు. మొత్తంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు, పరిపాలనపై అవగాహన లేమికి నిదర్శనమని నాని అభిప్రాయపడ్డారు.

**ఆ విషయంలో చంద్రబాబు దిట్ట!**

అదే సమయంలో పేర్ని నాని ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో తప్పుడు, దిగజారుడు రాజకీయాలు చేయడంలో చంద్రబాబు దిట్ట అని, ఎప్పటికప్పుడు వింత పోకడలతో ముందుకెళతారని మండిపడ్డారు. గతంలో ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లేవారని, కానీ ఇప్పుడు చంద్రబాబు డబ్బులిచ్చి పదవులు కొనుక్కునే కొత్త సంప్రదాయానికి తెరలేపారని ఆరోపించారు. ముందుగానే బేరం కుదుర్చుకుని, అడ్వాన్సులు ఇచ్చి రాజీనామాలు చేయించి, ఆ తర్వాత వారికి పదవులు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్టీఆర్ హయాం నుంచే చంద్రబాబుకు కుట్ర రాజకీయాలు అలవాటని, ప్రజాస్వామ్యం, విలువలను ఆయన పట్టించుకోరని దుయ్యబట్టారు. ఇక, చంద్రబాబు తనపై ఉన్న కేసుల విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. వైద్యం చేయించుకోకపోతే చనిపోతానంటూ బెయిల్ తెచ్చుకుని ఇప్పటికీ ఆసుపత్రికి వెళ్లలేదని, అధికారులను బెదిరించి కేసులు మాఫీ చేయించుకుంటున్నారని విమర్శించారు. అంతేకాకుండా, అమరావతిని చంపేసింది చంద్రబాబేనని, ఈ కుట్ర వెనుక ఉన్నది ఆయనేనని రాజధాని రైతులే అంటున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలన్నీ వైజాగ్‌కు తరలిపోతుంటే అమరావతిలో భూముల ధరలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చింది కేవలం దోచుకోవడానికేనని, దోచిన సొమ్మును దుబాయ్‌లో దాచుకుంటున్నారని ఆరోపించారు. దొంగ సర్టిఫికెట్ తెచ్చుకున్నంత మాత్రాన చంద్రబాబు పునీతుడు కాలేరని, కచ్చితంగా ఆయనపై ప్రకృతి తిరగబడుతుందని, అప్పుడు ఇదే కోర్టులు ఆయన్ను జైలుకు పంపుతాయని పేర్ని నాని స్పష్టం చేశారు.

## వెన్నంపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మారుపాక తిరుపతి.

- ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి.



సందేశం టైమ్స్ సైదాపూర్, డిసెంబర్ 02: వెన్నంపల్లి గ్రామ ప్రజలకు నమస్కారము, ఊరి అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి. ఈ సందర్భంగా మారుపాక తిరుపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి మన పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదంతో మీ ముందుకు వస్తున్నాను, మన ఊరి అభివృద్ధి కోసం, పని చేస్తాను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. అధికారం కోసం కాదు.. మీకు సేవ చేయడం కోసమే ఈ ముందడుగు. మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి. మన వెన్నంపల్లి గ్రామ ప్రజల మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కు మరియు మాజీ సింగల్ విండో చైర్మన్ సార బుడ్ల రాజిరెడ్డి,అబిడి కొండల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్, ఒంటెల లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి పరకాల రమేష్ అబిడి వీరారెడ్డి, కంది తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు మొలుగురి రవీందర్, యూత్ ప్రెసిడెంట్ కొంపెల్లి అనిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్జల మల్లారెడ్డి, సారబుండ్ల లింగారెడ్డి, నారగోని బాపన్న, బండ శివారెడ్డి, పేరాల ప్రభాకర్ రావు,పేరాల దేవేందర్, మాజీ సర్పంచ్ మొలుగూరి కొమురయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బీసా నరసయ్య మారుపాక స్వరూప,బిసా రాణి, శనిగరం రవీందర్, ములుగురు రాజయ్య, ములుగురు కొమురయ్య,మొలుగురి ఐలయ్య, మొలుగురిపోశయ్య, కనకం సమ్మయ్య,తోట రవీందర్, చింత మధు, డప్పు శ్రీనివాస్,అందే రాములు,సంఘాల మహేష్, మిడి దొడ్డి అంకుష్, డప్పు కుమార్, చిట్టిమల్ల సదానందం, చిట్టి మల్ల అంజి, బిసా వెంకటేష్, మారుపాక సుమన్, మారుపాక వినయ్, మారుపాక ప్రణయ్, మొలుగూరి శ్రీమన్, మారుపాక శ్రీనివాస్, మారుపాక ప్రసాద్, సంఘాల రాజయ్య, సంఘాల హరిబాబు, డప్పు రాజేష్,డప్పు చింటూ, కనకం అజయ్,ములుగూరి హరీష్ మొలుగూరి అశోక్, బండి రమేష్ సంఘాల మహేష్, పురిశెట్టి వెంకటయ్య, మొలుగూరి లక్ష్మీ ఆశీర్వాదంతో ముందుకు వస్తున్నాను వెన్నంపల్లి గ్రామ ప్రజలు దీవెనలు,ఆశిస్సులు నాపై ఉండాలని ఆశిస్తున్నాను.. కాబట్టి దయచేసి మీయొక్క అమూల్యమైన ఓటును నాకు వేసి గెలిపించగలరని నాయొక్క ప్రార్ధన...మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సేవకుడిగా పనిచేస్తానుఅని అన్నారు

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం - 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' పోస్టర్ ఆవిష్కరణ




సందేశం టైమ్స్ సిద్దిపేట జిల్లా డిసెంబర్ 02: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యపరచడానికి 'సైబర్ అవగాహన కార్యక్రమం' నిర్వహించబడింది. తెలంగాణ డీజీపీ – టీజీసీఎస్ బి డైరెక్టర్ షికా గోయల్ గారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని టీజీ ఐసీసీసీ లో 'ఫ్రాడ్ క ఫుల్ స్టాప్' ప్రోగ్రాం ఆవిష్కరించడం జరిగింది. అందులో భాగంగా సైబర్ నేరాల నివారణకు ఉద్దేశించిన 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' పోస్టర్‌ను సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శ్రీనివాసు గారు ఆవిష్కరించారు.


**సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శ్రీనివాసు గారు మాట్లాడుతూ :** నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయో, వాటిని ఎలా నివారించవచ్చో ప్రజలకు వివరించారు. ఏ.సి.పి. శ్రీనివాసు గారి కీలక సూచనలు: బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, పాన్ కార్డ్ నంబర్లు మరియు ముఖ్యంగా మొబైల్‌కు వచ్చే లిఒ.టి.పి. (One Time Password)లిలను ఎవరితోనూ పంచుకోవద్దు. సోషల్ మీడియా లేదా మెసేజ్‌ల ద్వారా వచ్చే తెలియని లింక్‌లు (Links) మరియు యాప్‌లను (Apps) ఇన్‌స్టాల్ చేయకూడదు. పార్ట్ టైమ్ ఉద్యోగాలు, అధిక లాభాల పేరుతో వచ్చే ఆన్‌లైన్ ప్రకటనలను నమ్మి డబ్బులు చెల్లించకూడదు. మీ వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల్లో లేదా పబ్లిక్ వైఫై (వైఫై )లలో ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ మీరు సైబర్ నేరానికి గురైతే, వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cyber-crime.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజలలో సైబర్ నేరాలపై మరింత అవగాహన పెంచడంలో దోహదపడుతుందని ఏ.సి.పి. శ్రీనివాసు గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండాలని కోరారు.

# కోదాడలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకుడు రవి నాయక్



**కోదాడ, డిసెంబర్ 02 (సందేశం టైమ్స్):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా సాగుతున్న నేపథ్యంలో కోదాడ మండలంలోని గుడిబండ నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకుడు గుగులోతు రవి నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వహిస్తున్న నామినేషన్ స్వీకరణ విధానాన్ని ఆయన సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. పల్లెపోరు వేడెక్కుతూ ఉండటంతో ఆశావాహ అభ్యర్థులు భారీగా క్లస్టర్ కేంద్రాలకు తరలివస్తున్నారని పరిశీలకుడు పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, రూరల్ ఎస్ఐ ఆంజనేయ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పత్రికల సర్క్యులేషన్ వెరిఫికేషన్: ఈ-మెయిల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు




**న్యూఢిల్లీ, (సందేశం టైమ్స్):** పత్రికల సర్క్యులేషన్ వెరిఫికేషన్ (CV) ప్రక్రియకు సంబంధించి భారత ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ (PRGI) కీలక నిర్ణయం తీసుకుంది. డెస్క్ ఆడిట్ విధానం ద్వారా పత్రికల సర్క్యులేషన్ వెరిఫికేషన్ కోసం దరఖాస్తులను ఈ-మెయిల్ ద్వారా సమర్పించే గడువును పొడిగిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ వెసులుబాటు కొనసాగుతుందని పీఆర్జీఐ (PRGI) స్పష్టం చేసింది. ప్రచురణకర్తలు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా సమర్పించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆసక్తి గల పత్రికల యజమానులు మరియు ప్రచురణకర్తలు తమ దరఖాస్తులను prgi-cv1@gov.in అనే ఈ-మెయిల్ చిరునామాకు పంపించవచ్చని సూచించారు. ఈ మేరకు 2025 సంవత్సరానికి సంబంధించి అధికారిక అడ్వైజరీ నెం. 47ను కూడా జారీ చేసింది. పూర్తి వివరాల కోసం పీఆర్జీఐ అధికారిక వెబ్‌సైట్ (https://prgi.gov.in) ను సందర్శించాలని అధికారులు కోరారు. ప్రచురణకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సందేశం టైమ్స్ ద్వారా తెలియజేయడమైనది.

# వట్పల్లి మండలంలో మర్వేల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల భారీ ర్యాలీతో నామినేషన్





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2డిసెంబర్ సంగారెడ్డి** వట్పల్లి మండలంలోని మర్వేల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు మంగళవారం భారీ ర్యాలీ నడుమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మర్వేల్లి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో చేరిన కార్యకర్తలు, యువత, మహిళలు డప్పుల సందడి, నినాదాలతో ఉత్సాహభరితంగా వట్పల్లి వరకు ర్యాలీ కొనసాగించారు. అనంతరం అభ్యర్థులు ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, స్థానిక అభిమానులు పాల్గొన్నారు.

# ఖాదిరాబాద్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే అనురాధ నామినేషన్





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2డిసెంబర్** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మన్నే అనురాధ రవి తో పాటు వార్డు సభ్యుల అభ్యర్థులు మంగళవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈసారి మహిళా రిజర్వేషన్ అమల్లో ఉండటంతో సర్పంచ్ పదవికి అనురాధ బీఆర్ఎస్ తరఫున పోటీలో నిలిచారు. నామినేషన్‌ల చివరి రోజు కావడంతో ఖాదిరాబాద్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు రాలీగా తరలి వచ్చి అభ్యర్థులకు మద్దతు తెలిపారు. నామినేషన్ దాఖలు అనంతరం అభ్యర్థులు ఎన్నికల అధికారికి పత్రాలు సమర్పించారు.

# టి-పోల్ యాప్‌లో నామినేషన్ నమోదు తప్పనిసరి


## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ తేజస్ పవాం



**సూర్యాపేట, డిసెంబర్ 2 (సందేశం టైమ్స్):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా, పారదర్శకంగా నమోదు జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులు సూచించారు. మంగళవారం ఆయన చిలుకూరు మండలం బెతవోలు, మునగాల మండలం ఆకుపాముల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ, "టీ-పోల్ యాప్‌లో అభ్యర్థుల నామినేషన్ వివరాలను సంక్షిప్తంగా, స్పష్టంగా నమోదు చేయడం తప్పనిసరి" అని తెలిపారు. నామినేషన్ కేంద్రాలలో సాయంత్రం 5 గంటల తర్వాత అభ్యర్థులు ఇంకా ఉన్నట్లయితే వారికి వరుస క్రమంలో టోకెన్లు జారీ చేసి నామినేషన్లు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు అధిక సంఖ్యలో వస్తే అదనపు నామినేషన్ కౌంటర్‌ని ఏర్పాటు చేసి నామినేషన్ స్వీకరణను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. డిసెంబర్ 3 నుండి 5 వరకు హుజూర్నగర్ డివిజన్‌లోని 7 మండలాల్లో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. ముందస్తుగా అవసరమైన పత్రాలు, వివరాలు సిద్ధం చేసుకుంటే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలియజేసిన ఆయన, అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే అక్కడి అధికారులను సంప్రదించవచ్చని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యానారాయణ, జడ్పీ డిప్యూటీ సిఈఓ శిరీష, తహసీల్దార్ ధ్రువ్ కుమార్, ఎంపిడిఓ నరసింహారావు, ఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవ దశ..చివరి రోజు నామినేషన్ల జోరు





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2డిసెంబర్** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుండి గ్రామపంచాయతీ స్థానిక సమర పోరుకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది ఆ ప్రక్రియ మంగళవారం చివరి రోజు కావడంతో ఆందోలు నియోజకవర్గంలోని ఆందోల్ మండలం నుండి అక్సాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షబానా, తాలెల్మ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గంగాధర్ సునీత, డాకూర్ గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వసంత్ రెడ్డి , నేరేడు గుంట నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగారాజిరెడ్డి.. రెబల్ గా రాజు పాటిల్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు సాయి కిరణ్ యాదవ్ ,వట్పల్లి మండలం సాయి పేట గ్రామం నుండి మహిళ అభ్యర్థి తోపాటు బిజెపి, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులతో పాటు.. వార్డు మెంబర్లు నామినేషన్లను ఆయా క్లస్టర్ పరిధిలోని ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ నామినేషన్ వేసేందుకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు దేవాలయాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభించి ర్యాలీగా కొనసాగి వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఇక నామినేషన్ల పర్వం ముగిసింది. రేపటినుండి బరిలో నిలిచిన అభ్యర్థులను బుజగింపులు, అభ్యర్థులు సమర్పించిన పత్రాలు పరిశీలన అధికారులు చేపట్టనున్నారు. అన్ని సరైన పత్రాలు ఉన్న అభ్యర్థులు బరిలో ఉంటారని వారికి గుర్తులు కేటాయించడం జరుగుతుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.





# “విద్యార్థులు ఉత్తమ పౌరులుగా



**భీమదేవరపల్లి, హనుమకొండ, డిసెంబరు 2 (మంగళవారం):** విద్యార్థులు చిన్ననాటి నుంచే సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి పిలుపునిచ్చారు. వంగర గ్రామంలోని డా. రంగారావు స్మారక బాలికల గురుకుల పాఠశాలను ఆమె మంగళవారం సాయంత్రం సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ విద్యాసంస్థ ఆవిర్భావం వెనుక ఉన్న ఆశయం దేశానికే ఆదర్శమని, మహిళలు అనేక రంగాల్లో రాణించడానికి ఆత్మవిశ్వాసమే ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి వంగర గ్రామానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే స్నేహితులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని, చిన్న విషయాలకే ఒత్తిడికి గురికాకూడదని వాణిదేవి సూచించారు. “పి.వి. నరసింహారావు, డా. పి.వి. రంగారావు సమయోచిత నిర్ణయాలతో మహోన్నతులయ్యారు. వారి జీవితం విద్యార్థులకు ప్రేరణ కావాలి” అని ఆమె అన్నారు. ఇంటర్ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన బాలికలకు తమ యాజమాన్యంలోని సురభి ఎడ్యుకేషనల్ సంస్థలో ఫైన్ ఆర్ట్స్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల సందర్భంగా అవకాశం కల్పిస్తామని వాణిదేవి హామీ ఇచ్చారు. పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు పి.వి. ప్రభాకర్‌రావు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పి.వి. నరసింహారావు ఆశ్రమ పాఠశాలల పునాది వేశారని, వంగర ఆశ్రమ పాఠశాల ఏర్పాటుకు డా. రంగారావు స్వంత భూమిని ఇచ్చిన విషయం చారిత్రకమని గుర్తుచేశారు. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ధ్యానం ఉత్తమ మార్గమని సూచించిన ఆయన, పాఠశాల శాశ్వత అభివృద్ధికి అవసరమైన సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని చెప్పారు. సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన టేబుల్స్‌ను తక్షణమే అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పి.వి. మదన్ మోహన్, పి.వి. శరత్‌బాబు మాట్లాడుతూ ధైర్యమే ప్రతి విజయానికి మూలమని, వంగర ఆశ్రమ పాఠశాల సుదీర్ఘ చరిత్రను నిలుపుకోవడంలో విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ అఫ్రజ్ సుల్తానా మాట్లాడుతూ తల్లిదండ్రులకు దూరంగా ఉన్న విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుండేలా తీర్చిదిద్దేందుకు యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయురాలు భార్గవి సహా సిబ్బంది కార్యక్రమం లో పాల్గొన్నారు.



## సమరసత సేవా ఫౌండేషన్ వారి ఆదర్వం లో

# హైందవ ధర్మ ప్రచార వేదిక








**(సీనియర్ జర్నలిస్టు కె.నాగరాజు) కలిగిరి, డిసెంబర్ 02, సందేశం టైమ్స్** హైందవ ధర్మ మూలాలను ప్రతి మారుమూల గ్రామాల వరకు ప్రచారం చేస్తూ హైందవ సోదరి సోదరులను ఏ కతాటిపై నడిపిస్తున్న ప్రచార వేదిక సమరసత సేవా ఫౌండేషన్ 2015 డిసెంబర్ 2 తేదీన ఆవిర్భవించి మంగళవారం తో దశాబ్దం పూర్తిచేసుకొని 11 వ వసంత లోకి అడిగిడిన శుభ సందర్భంగా స్థానికులు శుభాకాంక్షలు తెలియచేసారు.పి వి ఆర్ కె ప్రసాద్ ఆలోచనలో ఏర్పడిన సంస్థ,తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్‌గా,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా, ఆనాటి ప్రధాన మంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు మీడియా సలహాదారుగా,దేశానికి వివిధ పాత్రల్లో సేవలందించిన విశిష్ట ఐఏఎస్ అధికారి స్వర్గీయ పి.వి.ఆర్. కె. ప్రసాద్.. ప్రసిద్ధి చెందిన 60 మంది జగద్గురువులు, పీఠాధిపతుల కరకమలములతో..సమరసత సేవా ఫౌండేషన్ సంస్థని తిరుమల కొండలో ఆస్థాన మండపంలో దేవాది దేముడు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులుతో ప్రారంభం చేశారు.2015లో సంస్థ స్థాపించ బడినప్పుడు, దాని లక్ష్యంలో ప్రారంభ దశగా,సమరసత సేవా ఫౌండేషన్ ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా హిందూ సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు సాధికారత అందచేయడంపై దృష్టి సారించింది. ఎటువంటి మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాల్లో.. ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించ సంకల్పించారు.అప్పటికే ఉన్న జీర్ణ దేవాలయాల కోసం అవసరమైన పునరుద్ధరణ ప్రాజెక్టులను చేపట్టారు.



వీరి మార్గదర్శకం, చొరవతో.. ఎస్ ఎస్ ఎఫ్ సంస్థ, తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి (టీటీడీ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ,హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ( హెచ్ డి పిటి ) నుండి మద్దతు సహకారాన్ని పొందింది.సమరసత సేవా ఫౌండేషన్ లక్ష్యాలు,ఆలయాలకు సంబంధించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలను చేస్తూ.. ఆలయాల ప్రాముఖ్యతను తిరిగి పెంపొందించడం.. సంవేదనాత్మక ప్రాంతాల్లో కొత్తగా దేవాలయాలను నిర్మించడం, పాతవాటిని పునరుద్ధరణ చేయడాన్ని సులభతరం చేయడం,ఎక్కువ మంది సందర్శించేలా ప్రోత్సహించడం,ఇంటింటికీ వెళ్లడం, ధర్మ ప్రచారం చేయడం,స్థానిక హిందువులను కలిపి ఉంచడానికి, ప్రతి వారం భజన కార్యక్రమాలను నిర్వహించడం,సామాజిక సామరస్యానికి విఘాతం కలిగిస్తున్న మతమార్పిడులను నిరోధించడం, ఆధ్యాత్మికతను ప్రజలకు అందుబాటులోనికి తేవడం,వెనుకబడిన వర్గాలకు చెందిన హిందువుల్లో.. బలీయమైన విశ్వాసం పాదు కొలిపేందుకు కృషి చేయడం,మన హిందూ సమాజాన్ని మరింత ఐక్యంగా.. ఉంచడం, శాంతియుత ఆధ్యాత్మిక జీవనానికి మార్చడం,సమరసత సేవా ఫౌండేషన్ చేసిన విశిష్ట పనులు ఆంధ్రప్రదేశ్‌లోని హరిజన, గిరిజన, మత్యకార వివిధ ప్రాంతాలలో 822 దేవాలయాల నిర్మాణం, నిర్వహణ,ప్రతి ఆలయ నిర్మాణానికి టీటీడీ ద్వారా ఆర్థిక సహాయం అందించడం, అదనంగా,స్థానికంగా ఉన్న పెద్దలు,విభిన్న నేపథ్యాలకు చెందిన ప్రైవేట్ దాతలు ఆర్థికంగా వస్తుపరంగా సహకారాన్ని సేకరించడం, మనధర్మం పట్ల మక్కువ ఉన్న, అట్టడుగున ఉన్న,ఆయా వర్గాలకు చెందిన యువకులకు అర్చక శిక్షణ ఇచ్చి, అర్చకులు (పురోహితులు) గా నియమించబడ్డారు.వీరికి శిక్షణ ఇచ్చుటలో తి.తి.దే.వారు తమ వంతు పాత్ర నిర్వహించారు. బలహీన వర్గాలకు చెందిన 822 దేవాలయాలలో అర్చకులు ఇప్పుడు ఈ ఆలయాల్లో.. అర్చకస్వాములుగా సేవలు అందిస్తున్నారు.ఆలయ ప్రాంగణంలోనే..301 బాల వికాస కేంద్రాలను నిర్వహిస్తూ,ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఆయా వర్గాల పిల్లలకు విద్యను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తూ,వెనుకబడిన నేపథ్యాల నుండి పిల్లల విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి సాయంత్రం పాఠశాలలను ప్రారంభించింది.ఈ పాఠశాలలకు ప్రతిరోజూ సుమారుగా 7 వేల మంది పిల్లలు హాజరవుతున్నారు. వారి తల్లిదండ్రుల ఆనందానికి అవదులు లేవు.హిందూ ధర్మపరమైన ఆచారాలు, విశ్వాసాలపై అవగాహన పెంపొందించడానికి ఇంటింటికీ ధర్మ ప్రచారంలో,వేలాది మంది ఎస్ ఎస్ ఎఫ్ కార్యకర్తలు నిమగ్నమై ఉన్నారు.రాష్ట్రం మొత్తం మీద సుమారు 5 వేల గ్రామాల్లో గ్రామ ధార్మిక జట్లు వేయడం జరిగింది.రాష్ట్రం మొత్తం మీద 7వేల పైన దేవాలయాలలో వారం వారం భజనలు చురుకుగా జరుగుతున్నాయి.7వేల దేవాలయాలలో పౌర్ణమి సామూహిక హారతులు జరుగుతున్నాయి.సుమారు 2,500 చోట్ల సత్సంగాలు,నగర సంకీర్తనలు జరుగుతున్నాయి.ఎస్ఎస్ఎఫ్ ఒక బలమైన పునరాగమన కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈనాటికి, ఈ10సంవత్సరాల్లో 26 వేల మంది వ్యక్తులను హిందూ ధర్మంలోకి, విజయవంతంగా తిరిగి తీసుకువచ్చింది. ఇంటింటికీ ధర్మ ప్రచారంలో భాగంగా.. ఇప్పటి వరకు 16 దశల్లో 80 లక్షలకు పైగా కుటుంబాలకు మన హిందూ ధర్మానికి సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించాము.మండలం, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలలో ధర్మ ప్రచారకులకు,ధర్మ విస్తారకులకు ధార్మిక శిక్షణ అందించ బడుతున్నది.గిరిజన మండలాల్లో, గ్రామాల్లో గిరిజనుల చరిత్ర, వారసత్వం సంస్కృతిని, తెలియజేసే కరపత్రాలు,గిరిజన దేవతలను చిత్రీకరించిన స్టిక్కర్లను ఇంటింటికీ ధర్మ ప్రచారంలో పంపిణీ చేయడం జరిగింది.సంస్కృతి,పరియోజన విభాగం ద్వార మన సమాజంలో ధార్మిక చైతన్యం కోసం కృషి చేయడం జరుగుతున్నది. హిందూ ధర్మ ప్రచారానికి, అన్యమత ప్రచార నిరోధానికి, అన్యమత వ్యాప్తిని నివారించుటలో, మన హిందు బంధువుల పునరాగమనానికి సహాయ సహకారాలు అందించిన, అందిస్తున్న గ్రామ కార్యకర్తలకు, గ్రామస్థాయి పెద్దలకు, మండల, జిల్లా, విబాగ్ స్థాయి పురుష, మహిళ కార్యకర్తలు అందరికి సమరసత సేవా ఫౌండేషన్ వారి అభినందనలు ధన్యవాదాలు శు భాకాంక్షలు, తెలియజేసారు.అంతే కాకుండా కలిగిరి మండలం లో కట్టిన దేవాయలు 4, సిద్ధన కొండూరు, పెద్ద కొండూరు, వీరారెడ్డిపాలెం, కృష్ణారెడ్డి పాలెం, అదే కులస్తులకు అర్చక శిక్షణ ఇచ్చి దేవాలయం కేంద్రంగా అభిషేకాలు పూజా కార్యక్రమాలు చేయించడం, కట్టిన దేవాలయం దగ్గర బాల సంస్కార కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఆట,పాట, చదువు, సంస్కారం నెల్లూరు జిల్లా ధర్మ ప్రచారక్ కర్రా భాస్కర్,జిల్లా మహిళా సహ కన్వీనర్ అంజమ్మ,కలిగిరి మండలం కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, సహ కన్వీనర్ శ్రీహరి నాయడు,మండల మహిళా కన్వీనర్ పైడి రమాదేవి, సహ కన్వీనర్ నేలపాటి రాణెమ్మ,కలిగిరి అధ్యక్షులు కదిరి వెంకటరంగారావు, పాల్గొన్నారు.





## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం.



**గన్నవరం సందేశం టైమ్స్** గన్నవరంలోనీ వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు మహ్మద్ అబిదా, ఏ.లక్షిత, వేల్పుల బ్యూలా, ఏ కాక్షాయణి మరియు జి. దివ్య మణి ఒక్కొక్కరికి రు. 3000/–చొప్పున మొత్తం రు 15000/–లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడమైనది కళాశాల ప్రిన్సిపాల్ మానవత బాధ్యులందరినీ విద్యార్థులకు సిబ్బందికి పరిచయం చేశారు. మానవత చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించి రక్త దాతలు ఎవరైనా ఉన్నచో తెలియచేయవలసినదిగా విద్యార్థులను కోరారు కన్వీనర్ కర్రా వరప్రసాద్ మాట్లాడుతూ లక్ష్యం ధ్యేయంగా చేసుకొని లక్ష్య సాధనకై ఇప్పటి నుండి కృషిచేసినట్లయితే జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని విద్యార్థులందరూ లక్ష్య సాధనకై కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు అధ్యక్షులు వీసం ప్రసాదరావు మాట్లాడుతూ ఐకమత్యంగా ఉంటే ఎలాంటి సమస్యనైనా సాధించవచ్చునని కాబట్టి భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు గౌరవ సలహాదారు ముక్కామల సుబ్బారావు సభ్యుడు కనగాల వెంకటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు అధ్యాపకులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...



## ఢిల్లీలోనూ అరటి రైతుకు నిరాశే

### అక్కడ కూడా సిండికేట్

### రోడ్డుపై పారబోసిన రైతు




**పులివెందుల డిసెంబర్ 2 (సందేశం టైమ్స్):** ఢిల్లీలోనూ అరటి రైతుకు నిరాశే ఎదురయింది. అరటికాయలు దిగుబడిని తీసుకొని ఢిల్లీ వెళ్లిన ఆ రైతుకు అక్కడి వ్యాపారుల సిండికేట్ కళ్ళకు కట్టినట్లు కనిపించింది. ఇక చేసేదేమీ లేకపోవడంతో ఆ రైతు అక్కడే జెసిబి యంత్రంతో రోడ్డుపై పారబోశాడు. వివరాల్లోకి వెళితే.. లింగాల మండలంలో ఒక రైతు అరటి సాగు చేశాడు. సాగుకు లక్షలాది రూపాయలు వెచ్చించాడు. ఇలా కొన్నాళ్ల తర్వాత దిగుబడి ఆశాజనకంగా కనిపించింది. తన శ్రమకు ఫలితం దక్కిందని ఆశించాడు. కానీ చివరికి దిగుబడి చేతికందిన వేళ ఆశలు ఆవిరి కావడంతో ఆ రైతు పరిస్థితి దయనీయంగా మారింది. స్థానికంగా అరటికాయలను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఎవరు రాలేదు. కనుచూపుమేర చూసినా కనిపించలేదు. దీంతో ఆ రైతు పంట దిగుబడి తీసుకొని ఢిల్లీ వెళ్లాడు. అక్కడ మార్కెట్ లో అరటి దిగుబడిని విక్రయించే ప్రయత్నం చేశాడు. అక్కడ కూడా వ్యాపారులు సిండికేట్ కావడంతో ఆ రైతు అవాక్కయ్యాడు. వ్యాపారులు కూడా కొనుగోలుకు ముందుకు రాని పరిస్థితులలో ఒక జెసిబి యంత్రాన్ని ఉపయోగించి అక్కడే రోడ్డుపై కింద పార వేయించడం హృదయ విదారకరం. ఢిల్లీకి తీసుకెళ్లడానికి ఖర్చులు తడిసి మోపడంత అయ్యాయని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే అరటి సాగుకు క్రమక్రమంగా రైతులు దూరమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఢిల్లీ వెళ్లిన రైతులాగా ఎవరు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రభుత్వం స్పందించాలని అరటి రైతులు కోరుతున్నారు.

## నేషనల్ జంబోరి లో మేక వారి పల్లె ఉపాధ్యాయులు దేవ దత్తం






**బద్వేలు, డిసెంబర్ 02 (సందేశం టైమ్స్):** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో నవంబర్ నెల 23 నుండి 29 వరకు నిర్వహించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ జంబోరిలో బి. కోడూరు మండలం మేక వారి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయులు గా పని చేయుచున్న స్కౌట్ మాస్టర్ ఏ.డి.దేవదత్తం పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి రామక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా దేవదత్తం మాట్లాడుతూ.. వీలును బట్టి ఎప్పుడో ఐదు లేదా ఆరు సంవత్సరాల కు ఒక సారి నిర్వహించే నేషనల్ జంబోరిని ఈ సంవత్సరం ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభ సమావేశానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఆనంద్ బెన్ పటేల్ మరియు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాద్ హాజరవ్వగా ముగింపు సమావేశానికి మన దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవ్వడము నేషనల్ జంబోరి యొక్క గొప్ప తనము తెలియ చేస్తుందని దేవదత్తం అన్నారు.దేశంలో ని వివిధ రాష్ట్రాల నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్, స్కౌట్ మాస్టర్ లు, గైడ్ కెప్టెన్ లు వందల సంఖ్యలో పాల్గొనగా, దాదాపు ఒక లక్ష యాభైవేల మంది హాజరయ్యారన్నారు. మన కడప జిల్లా నుండి 60 మంది హాజరయ్యారన్నాన్నారు. వివిధ రాష్ట్రాల చరిత్ర , సంస్కృతి సంప్రదాయాలు తెలియ చేసేవిదంగా వారికి కేటాయించిన టెంట్ల దగ్గర గార్జట్లు ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా నృత్యాల ప్రదర్శన, వివిధ వేషధారణలు కన్నుల విందు చేశాయి. మన జిల్లా నుండి ఏడుకొండల వారు శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ సిద్ధయ్య స్వామి వేశ దారణలు ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాల ప్రత్యేక వంటకాల స్టాళ్ళు, వైమానిక దళం స్టాళ్ళ, మిలిటరి దళాలు వినియోగించే ఆయుధాల ప్రదర్శణ, పోలిసు వ్యవస్థ వినియోగించే ఆయుధాల ప్రదర్శణ విద్యార్థులకు ఎంతగానో అబ్బుర పరిచాయి. ఎంతో విజ్ఞానాన్ని వినోదాన్ని అందించాయి.విద్యార్థులు వివిధ అడ్వెంచర్స్ లో పాల్గొని ప్రోత్సాహక బహుమతులు పొందారు. భయంకరమైన చలిలో ఉదయం 5 గంటలకే నిద్ర లేచి ఎక్సర్ సైజ్ చేయడం, స్నానం చేయడం స్కౌట్ అండ్ గైడ్ ప్రార్థన, జెండా ఆవిష్కరణ లో పాల్గోనడం విద్యార్థులలో క్రమశిక్షణ, నిబద్దత అలవరచాయని అన్నారు.ఈ లాంటి గొప్ప క్యాంపులో పాల్గోనే అవకాశం కల్పించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు స్కౌట్ అండ్ గైడ్స్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతన్నా మన్నారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006